# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల సంక్షేమం
- కాంగ్రెస్ గ్యారెంటీ లేని వాగ్దానాలను నమ్మి మోసపోవద్దు
- ములుగు బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- వెంకటాపూర్‌లో బంజారాల ఆత్మీయ సమ్మేళనం



మంగపేట: మల్లూరు లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా పూజలు చేస్తున్న నాగజ్యోతి

వెంకటాపూర్, అక్టోబర్ 28: సీఎం కేసీఆర్ ఆశీర్వదించి ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా పంపించారని, ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. శనివారం మండల కేంద్రంలో సుమారు రెండు వేల మందితో ఏర్పాటు చేసిన బంజారాల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ఓట్లు వేస్తే గెలవగానే ఛత్తీస్‌గఢ్, ఢిల్లీల్లో తిరుగుతారని, ప్రజా సమస్యలను పట్టించుకోరని తెలిపారు. తాను పేదింటి బిడ్డనని, ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో తోడుంటానని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని, రైతు బంధును ఆపాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన వారిని గ్రామాల్లో తిరగనివ్వదని పిలుపునిచ్చారు. తండా వాసులకు పక్కా ఇళ్లు నిర్మించాకే తాను ఇల్లు కట్టుకుటానని తెలిపారు. గ్యారెంటీ లేని వాగ్దానాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని, ఆలోచించి అభివృద్ధి చేసే ప్రభుత్వానికి ఓటు వేయాలని సూచించారు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేని కుట్రదారులను తరిమి కొట్టాలన్నారు. తనకు అవకాశమిచ్చి అభివృద్ధికి పట్టం కట్టాలని, మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలోని హామీలన్ని అమలు చేస్తారని పేర్కొన్నారు. అనంతరం మూడు మండలాల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు మాట్లడుతూ.. 50 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ జైలు, బెయిలుతోనే గడిచాయని, ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన బడే నాగజ్యోతిని గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు భూక్యా దేవ్‌సింగ్, మాజీ మంత్రి చందూలాల్ కుమారుడు ధరంసింగ్, మల్క రమేశ్, అర్జున్‌నాయక్, తిరుపతి, సదన్లాల్, జగన్, జగరాం, గణేశ్, రాజు, రవి, కిషన్, రఘువీర్, కూరెళ్ల రామచారి, మండల శ్రీధర్‌రెడ్డి, చంటి భద్రయ్య, నాయకులు, బంజారా సోదరులు పాల్గొన్నారు.

### మల్లూరు ఆలయంలో ప్రత్యేక పూజలు

మంగపేట: మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీ నర్సింహస్వామి దేవస్థానంలో శనివారం బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, రోడ్లు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ నూతిల కంటి ముకుందం, అర్చలు సంప్రదాయంగా స్వాగతం పలికి గోత్రార్చనలు నిర్వహించారు. స్వామి శేష వస్త్రాలు, చిత్రపటాలు, తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు ఇచ్చారు. పూజలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, ఎరంగారి మోహన్‌రావు, అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, రాజశేఖర్‌శర్మ, పవన్‌కుమార్ ఆచార్యులు, ఈశ్వర్‌చందుశర్మ, సుధీర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన వారితో సతీశ్‌రెడ్డి, నాయకులు

ములుగురూరల్, అక్టోబర్ 28: ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వలసల పరంపర కొనసాగుతున్నది. 'బైబై సీతక్క... వెల్‌కమ్ జ్యోతక్క' అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర రెడ్కో చైర్మన్, ములుగు మండల ఎన్నికల ఇన్‌చార్జి ఏరువ సతీశ్‌రెడ్డి అన్నారు. శనివారం ములుగులో కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ అనుముల సురేశ్ శిరీషతో పాటు పలువురు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి సతీశ్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదింటి బిడ్డ అయిన బడే నాగజ్యోతి ప్రజాసేవను వారసత్వంగా అందుకొని పోరాట యోధుడి కుమార్తెగా ఎన్నికల బరిలో నిలిచిందని, ఆమె గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో కొనుకటి రవీందర్, పోసాని సాయి, బద్దుల నవీన్, ప్రవీణ్, చాగంటి మల్లేశ్, బానోత్ స్వామి, తప్పిడి శివ, షేక్ పాషా, బజ్జల ఓదేలు, యాదండ్ల కుమార్, మర్రికుక్కల రాజు, సోల తరుణ్, గుగులోత్ శివ, వెనకొల్లు సుధాకర్, అంబాల రాజు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్‌రెడ్డి, ములుగు పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, సీనియర్ నాయకులు కాకి పురుషోత్తం, మేర్గు సంతోష్, గజ్జి నగేశ్, అరుణ్ పాల్గొన్నారు.



ఇస్సిపేట కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న గండ్ర జ్యోతి

# ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉన్నది

- పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి
- మొగుళ్లపల్లిలో పార్టీ కార్యకర్తల సమావేశాలు
- ఎమ్మెల్యే గండ్ర గెలుపునకు కృషి చేయాలని పిలుపు

చిట్యాల(మొగుళ్లపల్లి), అక్టోబర్ 28 : నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉన్నదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. శనివారం మండలంలోని రంగాపూర్, పాతఇస్సిపేట, ఇస్సిపేట, చింతలపల్లి, మేదరమట, పిడిసిల్లా, పెద్దకొమిటిపల్లి, ఎల్లారెడ్డిపల్లి, అంకుషాపూర్ గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు బలుగూరి తిరుపతిరావుతో కలిసి ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. పార్టీ పటిష్టత కోసం ప్రతి కార్యకర్త పాటుపడాలని, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి మెజార్టీ తీసుకురావాలని సూచించారు. సీఎం కేసీఆర్ ప్రాజెక్ట్‌లను నిర్మించి వ్యవసాయానికి సాగునీరు అందించి దేశానికే అన్నపూర్ణగా మార్చారన్నారు. రైతుల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ మోసపూర్తి వాగ్దానాలను నమ్మవద్దని, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందుతున్నాయని పేర్కొన్నారు. కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించి గండ్ర గెలుపునకు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. మూడోసారి కారు గుర్తుకు ఓటువేసి గండ్రను గెలిపించుకొని, అభివృద్ధిని కొనసాగించుకుందామని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యార సూజాతా సంజీవరెడ్డి, జడ్పీటీసీ జోరుక సదయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొడారి రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగారావు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎంలపై అవగాహన ఉండాలి

**ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ములుగురూరల్, అక్టోబర్ 28: అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులకు ఎన్నికల కమిషన్ రూపొందించిన మార్గదర్శకాలతో పాటు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికలు నిర్వహించే అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. పోలింగ్ అధికారులు ఈవీఎం యంత్రాలపై అవగాహన ఉండాలని, వాటి పని తీరు, మాక్‌పోల్ నిర్వహణ, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ అంశాలపై అవగాహన ఉంటే ఓటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించవచ్చని తెలిపారు. అనంతరం ములుగు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో అంకిత్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలపై అవగాహన పెంచుకొని అందుకు తగిన ఏర్పాట్లను ముందస్తుగా చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం స్క్రీన్‌పై పోలింగ్ ఈవీఎంల నిర్వహణపై కలెక్టర్ వివరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, డీఎస్ వెంకన్న, తహసీల్దార్లు విజయ్‌భాస్కర్, సలీం, రవీందర్, రమాదేవి, ఇతర అధికారులు ఉన్నారు.



అధికారులకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

# గ్యారెంటీ, వారెంటీ లేని కాంగ్రెస్‌ను నమ్మొద్దు

- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- కాంగ్రెస్‌ను నమ్మితే కన్నీళ్లే మిగులుతయ్
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు
- కాటారంలో ముఖ్య కార్యకర్తల సమావేశం



మల్హార్: కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు

మహదేవపూర్, (కాటారం), అక్టోబర్ 28 : గ్యారెంటీ, వారెంటీ లేని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మి మోసపోవద్దని, నమ్మితే మళ్లీ కన్నీళ్లే మిగులుతాయని మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీచైర్మన్ పుట్ట మధు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటే చీకటి, అది ఎక్కడ అధికారంలోకి వచ్చినా అక్కడ చీకట్లు తప్పా వెలుగు ఉండవన్నారు. కర్ణాటకలో ఎన్నికల్లో మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అక్కడి ప్రజల సమస్యలను పట్టించుకోకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తేనే మన బతుకులు బాగుపడతాయని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చొవరతోనే అభివృద్ధి సాధ్యమైందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా ప్రజలకు వివరించాలని సూచించారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేశ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్, సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, అన్నివర్గాల ప్రజలకు మేలు చేసేలా బీఆర్ఎస్ మ్యనిఫెస్టో రూపొందించారని, యువత పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మండలంలోని చిదినేపల్లి, పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు సుమారు 200 మంది బీఆర్ఎస్‌లో చేరారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులపై బీఆర్ఎస్ లో చేరినట్లు వారు పేర్కొన్నారు. పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, సర్పంచ్ తోట రాధమ్మ, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్యరెడ్డి, సీనియర్ నాయకుడు కర్రు నాగయ్య, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కుడుదుల రాజబాపు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, మండల యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, ఎంపీటీసీలు రాజమణి, బాసాని రవి, ఎల్లయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి వంగళ రాజేంద్రచారి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పంతకాని సడవలి, మాజీ సింగిల్ విండో చైర్మన్ తుల్సగరి శంకరయ్య, నాయకులు పాల్గొన్నారు.

### అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాదే

మల్హార్: ఎన్నికలు వచ్చాయంటే కాంగ్రెసోళ్లు నోట్లు పంచుడు తప్పా ప్రజల సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని, అలాంటి వారి మాటలను నమ్మి మోసపోవద్దని పెద్దపల్లి జడ్పీచైర్మన్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు అన్నారు. మండలంలోని తాడిచర్లలో నిర్వహించి పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తనదని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక మందికి సాయం, సేవ కార్యక్రమాలు చేపట్టామని, రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 300 మంది యువకులు పుట్ట మధు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మల్క ప్రకాశ్‌రావు, రైతుబంధు సమితి అధ్యక్షుడు గోనె శ్రీనివాస్‌రావు, సర్పంచులు సత్తయ్య, రమేశ్, ఎంపీటీసీ రావుల కల్పనా మొగిళి, నాయకులు కే రవి, తాజుద్దిన్, యాదగిరిరావు, బీరాజయ్య, అయూబ్‌ఖాన్, హరీశ్, రాజేశ్వరరావు, సదానందం, మల్లేశ్, సమ్మయ్య, రవి పాల్గొన్నారు.